పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే సీఎం లక్ష్యం

ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే సీఎం వైఎస్ జగన్ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సుధీర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని రాణీవనం 1వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ఎన్నికలలో చంద్రబాబు హామీలిచ్చి మోసం చేసిన తీరు, ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీలు నెరవేరుస్తూ ఎలా పాలిస్తున్నారో ఆధారాలతో సహా వివరించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగున్నరేళ్లలో సీఎం జగనన్న ప్రతి ఇంటికి రూ.లక్షల్లో లబ్ధి చేకూర్చారన్నారు. టీడీపీ నేతలు ఎ నాడైన మీవద్దకు వచ్చార అని ప్రశ్నించారు. ప్రజలు వద్దు అంటున్నా అదినారాయణరెడ్డి ఎర్రగుంట్లను మున్సిపాలిటీ చేసి ప్రజలపై పన్నుల భారం మోపారన్నారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను ఆయన ఎగురవేశారు. కౌన్సిలర్ మహమ్మద్ ఆలీ, 1వ వార్డు ఇన్‌చార్జి ప్రశాంత్, కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, 17వ వార్డు కౌన్సిలర్ ఎరికలరెడ్డి, పార్టీ నాయకులు రాజేశ్వరరెడ్డి, సయ్యద్ హసం, మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ పాల్గొన్నారు.

జమ్మలమడుగు రూరల్ : పేద ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయం అని అందుకోసం ఆయన అహర్నిశలు పాటు పడుతున్నారని జమ్మలమడుగు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు వల్లంభాయి హృషికేశవరెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని గొరిగెనూర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ఎంపీపీ గుద్దేటి హరిత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

జమ్మలమడుగులో..

జమ్మలమడుగు : పట్టణంలోని ఎత్తపువారి కాలనీలో 11, 12వ వార్డుల పరిధి సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనేకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరోసారి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలుపించుకోవాలన్నారు. ఇప్పటికే జిందాల్ స్టీల్‌ప్లాంట్‌తో పాటు, పర్యాటక కేంద్రమైన గండికోటను అభివృద్ధి చేయడంలో భాగంగా ఒబెరాయ్ హోటల్స్ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ప్రజలు రాబోయే ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్‌సీపీని గెలిపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో, కౌన్సిలర్ పోచిరెడ్డి, వేణు, మార్బల్‌శ్రీను, మార్కెట్‌యార్డు చైర్మన్ రమణారెడ్డి పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల రూరల్ : రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం పట్టణంలోని బయమ్మతోట సచివాలయ పరిధిలోని ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. సంక్షేమ పథకాల జాబితా, వాటి మొత్తం విలువ రూ.30 కోట్లకు సంబంధించి హోర్డింగ్‌ను, పార్టీ జెండాను ఆవిష్కరించారు. సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, జేసీఎస్ కన్వీనర్లు పార్నపల్లె కిశోర్, చంద్రమౌళి, వైఎస్సార్‌సీపీ నాయకులు కడియాల లక్ష్మీనారాయణ, లాయర్ ఓబుళరెడ్డి, గాజుల శైలజ, వెంకటసుబ్బయ్య, బ్యాటరీ ప్రసాద్, డేనియల్, రసూల్, శ్రీరాములు, కౌన్సిలర్లు కోడిరమణ, సిద్ధయ్య, దాసరి చంద్రమౌళి పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : అలవలపాడు గ్రామ సచివాలయంలో నిర్వహించిన వై నీడ్స్ ఏపీ జగన్ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీగాయత్రి, మండల ఉపాధ్యక్షురాలు రమణమ్మలు పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పి అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, వైఎస్సార్సీపీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అలవలపాడు సచివాలయ పరిధిలో రూ.17,17 కోట్ల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. ఏట సోమశేఖరరెడ్డి, అలవలపాడు సర్పంచ్ గజ్జెల లక్షుమ్మ, సోషల్ మీడియా కో కన్వీనర్ సుదర్శన్‌రెడ్డి, వేంపల్లె ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్.జయరాములు, సచివాలయ కన్వీనర్లు పేరం చిన్న నాగిరెడ్డి, రామిరెడ్డి శేఖరరెడ్డి, పగడాల రాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : ప్రభుత్వం నాలుగున్నరేళ్ల కాలంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకటబయపురెడ్డిలు తెలిపారు. మండల పరిధిలోని చాగలేరు గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాల ద్వారా గ్రామాల్లో 80 శాతం కుటుంబాలు లబ్ధి పొందాయన్నారు. అనంతరం సర్వే కిట్లను వలంటీర్లకు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీదేవి, సర్పంచ్‌లు అర్జున్, చెన్నారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎర్రగుంట్లలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

చక్రాయపేటలో..

చక్రాయపేట : నిత్యం ప్రజా క్షేమం కోరి వారి ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్న వ్యక్తి కనుకనే ఏపీకి జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. కుమార్ల కాల్వ సచివాలయంలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చక్రాయపేట మండలంలో రూ.2వేల కోట్లతో కాలేటి వాగు ప్రాజక్టును అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, సర్పంచులు శ్రీధర్‌రెడ్డి, లక్షు మయ్య,ఎంపీటీసీ గంగిరెడ్డి, ఎంపీడీవో శివారెడ్డి, ఈవోపీఆర్‌డి గంగు లయ్య, మాజీ ఎంపీటీసీ సుబ్బిరెడ్డి, మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు మౌలా పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : కోమన్నూతల సచివాలయ ఆవరణలో మా నమ్మకం నువ్వే జగన్, ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాల్లో ఎంపీపీ అలవలపాటి రమాదేవి పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల బోర్డు, వైఎస్సార్‌సీపీ జెండాలను ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పి.వి.సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, జెడ్పీటీసీ యర్రావుల పుష్ప, ఉప సర్పంచ్ పుల్లారెడ్డి, ఎంపీటీసీ రాజు, తాతిరెడ్డిపల్లె సర్పంచ్ మల్లికేశ్వరరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్రనాథరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి. శ్రీనివాసరెడ్డి, మండల నాయకులు మల్లికార్జునరెడ్డి, డైరెక్టర్లు కాటేశ్వర, నారాయణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ కర్ణా రమేష్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ కడప పార్లమెంటరీ కన్వీనర్లు జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

తొండూరులో..

తొండూరు : మండల పరిధిలోని మల్లేల సచివాలయ పరిధిలో సర్పంచ్ నాదెండ్ల రజియా అధ్యక్షతన ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంలో శాప్ రాష్ట్ర డైరెక్టర్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రవీంద్రారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును ఆయన ఆవిష్కరించారు. మండల పరిశీలకుడు రామమునిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు శశికాంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు షఫి, రాష్ట్ర డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, మండల రైతు సంఘం నాయకులు వెంకట్రామిరెడ్డి, అశ్వనికుమార్, అమరనాథరెడ్డి, రంగారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : అంకాలమ్మగూడూరు సచివాలయ పరిధిలో జేసీఎస్ మండల కన్వీనర్ భాస్కర్‌రెడ్డి, మహేశ్వరరెడ్డిల ఆధ్వర్యంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల సంక్షేమ పథకాలతో ప్రజలకు అందిన నిధులను తెలిపే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు అశోక్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, సోమిరెడ్డి, బాబురెడ్డి, సోమశేఖరరెడ్డి, నర్సారెడ్డి, కటికరెడ్డి శ్రీనివాసరెడ్డి, రవీంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలనకు ప్రోగ్రెస్ కార్డే ఈ బోర్డు అని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తనయుడు, సీకే దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక 4వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి? కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎంపీటీసీ చెన్నకేశవరెడ్డి జెండా ఆవిష్కరించారు. హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఏఎస్‌ఓ నరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రఘునాథరెడ్డి, గఫార్, నిఖిల్‌రెడ్డి, సుగంధి, ఇస్మాయిల్, నాగేశ్వర్‌రెడ్డి, జావీద్, తదితరులు పాల్గొన్నారు.



జమ్మలమడుగులో జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ శివమ్మ



పులివెందులలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు

వల్లూరులో..

వల్లూరు : మండలంలోని తోల్లగంగనపల్లె గ్రామ సచివాలయం ఆవరణలో మంగళవారం నిర్వహించిన మా నమ్మకం నువ్వే జగనన్నా కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యుడు అబ్బిరెడ్డి వీరారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డులను ఆవిష్కరించి వైఎస్ఆర్‌సీపీ జండా ను ఆవిష్కరించారు. ఎంపీడీవో కేఆర్ఎం ప్రసాద్, జడ్పీటీసీ వెంకట సుబ్బయ్య, సచివాల య జేసీఎస్ ఇన్‌చార్జి శంకర్‌రెడ్డి, సర్పంచ్ రాజన్న, పార్టీ నేతలు శివ కుమార్‌రెడ్డి, చంద్రారెడ్డి, అయవారురెడ్డి, ఓబుల్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, సుదర్శన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, రాజ కుళాయప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన ఏపీకి జగన్ ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో చింతకొమ్మదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం నాయకులు, కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లతో సమావేశమై వారికి సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం సచివాలయం 2లో సంక్షేమ పథకాల సూచిక బోర్డులను గ్రామపంచాయతీ సర్పంచ్ సిద్దిగారి వెంకటసుబ్బయ్య ఆవిష్కరించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మ రాజేంద్ర ప్రసాద్‌రెడ్డి, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



వేంపల్లె: సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ లక్ష్మీగాయత్రి, తదితరులు



వేముల : చాగలేరులో జెండాను ఆవిష్కరిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీలు



చక్రాయపేటలో సంక్షేమ పథకాల డిజిటల్ బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్ కొండారెడ్డి



లింగాల : మాట్లాడుతున్న ఎంపీపీ రమాదేవి

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుందామని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డిలు పిలుపునిచ్చారు. మండలంలోని చీమలపెంట సచివాలయంలో నిర్వహించిన ఏపీకి సీఎం జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డు, మానమ్మకం నువ్వే జగనన్న జెండాను ఆవిష్కరించారు. జేసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గౌరిశంకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని అనిమెల సచివాలయంలో సర్పంచు నరేష్‌రెడ్డి ఆధ్యక్షతన జరిగిన ఏపికి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి పాల్గొని మాట్లాడారు. సంక్షేమ పథకాల సూచిక బోర్డును ఆవిష్కరించారు. ఎంపీటీసీ రాఘవ యాదవ్, మండల అభివృద్ధి చంద్రశేఖర్‌రెడ్డి, పరిశీలకుడు జగన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



తొండూరులో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న శాప్ రాష్ట్ర డైరెక్టర్ రవీంద్రారెడ్డి



సింహాద్రిపురం : సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కమలాపురంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న నరేన్ రామాంజులరెడ్డి



వల్లూరు : తోల్లగంగనపల్లెలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న అబ్బిరెడ్డి వీరారెడ్డి



వీఎన్‌పల్లె : వలంటీర్లకు కిట్‌లను అందజేస్తున్న రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి



జమ్మలమడుగు రూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న హృషికేశవరెడ్డి

క్లుప్తంగా

గుడిని తొలగించవద్దని వినతి

ఎర్రగుంట్ల : రాయచోటీ నుంచి చాగలమర్రి వరకు జరుగుతున్న నాలుగు లైన్ల రహదారి విస్తరణలో వీరాంజనేయస్వామి దేవాస్థానంనకు ఇబ్బంది లేకుండా చూడాలని ఎర్రగుంట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ వారు కోరారు. మంగళవారం నిడుజివ్వి గ్రామంలో ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డిని వారు కలసి వినతిపత్రం అందించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వెంటనే సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

వైద్య సేవలపై తనిఖీ

సింహాద్రిపురం : మండలంలోని గురిజాల గ్రామంలో ఉన్న వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ను మంగళవారం కేంద్ర, రాష్ట్ర బృందాలు తనిఖీ చేశాయి. బృందంలో మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలనుంచి వచ్చిన ప్రత్యేక అధికారులు పీహెచ్‌సీని పరిశీలించి అక్కడి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఎన్‌క్యూఎస్ జిల్లా కో ఆర్డినేటర్ రమేష్, బిదినంచర్ల ఆరోగ్య కేంద్ర డాక్టర్ ఖాజాముద్దీన్, ఆరోగ్య విస్తరణాధికారి సుకుమార్, సిహెచ్‌ఓలు, సీనియర్ అసిస్టెంట్ గంగ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

అందరికీ ఇల్లు ఇవ్వాలన్నదే జగనన్న ధ్యేయం

చక్రాయపేట : ప్రతి నిరుపేదకూ పార్టీలతో సంబంధం లేకుండా ఇల్లు ఇవ్వాలన్నదే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం అని చక్రాయపేట మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. మండలంలోని సురభి గ్రామం బాలతిమ్మయ్యగారిపల్లెకు చెందిన 24 మందికి పక్కా గృహాలు మంజూరైనప్పటికీ తగిన స్థలం లేనందున ఇంటి నిర్మాణం చేసుకోలేక పోతున్నామని పలువురు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన సర్వేయర్‌ను పిలిపించి గ్రామానికి సమీపంలోనే ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. చదును చేయించి లబ్ధి దారులకు పట్టాలు ఇప్పించాలని ఎంపీపీ మాధవీబాలకృష్ణ, సర్పంచ్ శ్రీనివాసులు, మండల ఉపాధ్యక్షుడు వేదమూర్తిలకు సూచించారు.

ఎర్రగుంట్లకు చేరిన పాదయాత్ర

ఎర్రగుంట్ల : రాబోవు సాధారణ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175కి 175 స్థానాలు గెలిచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిషన్ మాజీ సభ్యుడు కట్టిపోగు బసవరావు ఇడుపులపాయ నుంచి ఇచ్చాపురం వరకు చెపట్టిన పాదయాత్ర మంగళవారం ఎర్రగుంట్లకు చేరుకున్న వీరికి ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి ఘనస్వాగతం పలికారు. వీరు ఎర్రగుంట్ల నుంచి పోట్లదుర్తి మీదుగా ప్రొద్దుటూరుకు బయలుదేరారు.

కళ్లు ఉండి చూడలేని కబోది రామచంద్ర యాదవ్

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించేస్థాయి రామచంద్ర యాదవ్‌కు లేదని.. ఆయన కళ్లు ఉండి అభివృద్ధి చూడలేని కబోది అని వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగపు నాయకులు జశ్వంత్‌రెడ్డి, దాసరి చంద్రమౌళిలు తెలిపారు. మంగళవారం స్థానిక పాత ఎమ్మెల్యే కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గత నాలుగేళ్లుగా ఆర్థికాభివృద్ధి గురించి కేంద్ర ప్రభుత్వమే రాష్ట్ర ప్రభుత్వాన్ని మెచ్చుకోవడం నీ కళ్లకు కనపడలేదా అని రామచంద్రను ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగిందో పర్యటించి రామచంద్ర తెలుసుకోవాలన్నారు. ఎలాగో పులివెందులకు వచ్చావు కాబట్టి పులివెందులలో ఎంత అభివృద్ధి జరిగిందో గడప గడపకు వెళ్లి తెలుసుకుంటే బాగుండేదన్నారు. రౌడీయిజం చేసేవారై ఉంటే పులివెందులకు నీవు వచ్చి పోలీస్‌స్టేషన్‌లో సీఎంపై కేసు పెట్టి తిరిగి వెళ్లేవాడివా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో విలువ ఇచ్చేవారు వైఎస్ కుటుంబ సభ్యులు కాబట్టి వైఎస్ కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రజలు అధికారం కట్టబెట్టారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగపు నాయకులు మహీంద్ర, యోహాన్, స్వర్ణకారుల సంఘం నాయకులు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగపు నాయకులు జశ్వంత్‌రెడ్డి

రామచంద్ర యాదవ్ ఒక పెద్ద సైకో

వేముల : భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ పెద్ద సైకో అని.. ముఖ్యమంత్రి జగన్‌పై ఆరోపణలన్ని అవాస్తవాలేనని వేముల ఎంపీపీ గంగాదేవి మండిపడ్డారు. మంగళవారం వేముల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సోమవారం పులివెందుల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం సిగ్గుచేటు అన్నారు. జగన్‌పై చేసిన ఆరోపణలన్ని పచ్చి అవాస్తవాలే అన్నారు. చంద్రబాబు, జనసేన, బీజేపీల డైరెక్షన్‌లోనే బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ కేసు పెట్టారన్నారు. నాలుగేళ్ల జగన్ పాలనలో అక్రమాలు జరుగుతుంటే ఇంతవరకు గాడిదలు కాస్తున్నారా అంటూ రామచంద్రపై ధ్వజమెత్తారు. చంద్రబాబు మెప్పు కోసం ఇలా అడ్డగోలు రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సీఎం వైఎస్ జగన్‌కు వస్తున్న ఆదరణ చూసి కొంతమంది బడా నాయకులు కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా రామచంద్ర యాదవ్‌ను పావుగా ఉపయోగించుకుంటున్నారన్నారు. ఇలాగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలు తరిమి తరిమి కొడతారని రామచంద్రయాదవ్‌ను గట్టిగా హెచ్చరించారు. పులివెందుల పోలీస్‌స్టేషన్‌లో జగన్‌పై అసంబద్ధ ప్రకటనలు చేసినందుకు రామచంద్రయాదవ్ వెంటనే రాష్ట్ర ప్రజలకు క్షమాపణలు చెప్పాలని ఎంపీపీ డిమాండ్ చేశారు.



వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి

సమస్యలను పరిష్కరించండి

ఎర్రగుంట్ల : మున్సిపల్ అధికారులు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్లు పెన్నారషీద్, మహమ్మద్ ఆలీ, ఎరికలరెడ్డి వారి వార్డులలోని సమస్యలపై ప్రశ్నల వర్షం కురిపించారు. ముందుగా వార్డులలోని సమస్యలను పరిష్కరించాలని ప్రజలు మమ్మల్ని ప్రశ్నిస్తున్నారని వారు వాధించారు. పందులు, కోతులు అధికంగా ఉన్నాయని, వాటిని నివారించాలన్నారు. 11వ వార్డులోని పైపులైన్ డ్రైనేజీ వేయాలని కోరారు. తర్వాత మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ వార్డులలో కౌన్సిలర్లు అడిగిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్‌ను ఆదేశించారు. అలాగే దోమల బెడద కూడా అధికంగా ఉందని వారు తెలిపారు. వీటిపై మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పందులు కోతుల నివారణకు చర్యలు తీసుకంటామని, అలాగే దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కో–ఆప్షన్ సభ్యులు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఎల్ఐపీ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

వల్లూరు : ఉపాధ్యాయులు అభ్యసన–అభివృద్ధి (ఎల్ఐపీ) శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని పాఠశాలల్లోని విద్యార్థులకు మెరుగైన, నాణ్యమైన విద్యా బోధనను అందించి అభ్యసనా సామర్థ్యాలను పూర్తిస్థాయిలో పెంపొందింప చేయ డానికి కృషి చేయాలని జిల్లా విద్యా శాఖాధికా రి రాఘవ రెడ్డి తెలిపారు. మండలంలోని గంగాయపల్లెలో వున్న ఏపీ మోడల్ స్కూల్‌లో మంగళవారం ప్రారంభమైన వల్లూరు, కమలాపురం మండలాల బాషోపాధ్యాయుల మొదటి దశ ఎల్ఐపీ శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గతంలో ఇచ్చిన ఎల్ఐపీ శిక్షణకు, ప్రస్తుతం జరుగుతున్న ఎల్ఐపీ శిక్షణకు మధ్యగల తేడాను ఆయన వివరించారు. అనంతరం రీసోర్స్ పర్సన్‌లు తెలుగు, ఇంగ్లీషు బోధనపై శిక్షణ ఇచ్చారు. ఎంఈవోలు లిల్లెమ్మ, బేబి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

బస్‌స్టాప్, షెల్టర్ నిర్మాణానికి సన్నాహాలు

ఎర్రగుంట్ల : పట్టణంలోని మెయిన్ బజార్‌లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల సమీపంలో బస్‌స్టాప్, షెల్టర్ నిర్మించుటకు ఎర్రగుంట్ల ఆర్యవైశ్య సంఘం సభ్యులు ముందుకు వచ్చారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వాటి నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. తర్వాత ఆర్టీసీ డిపో మేనేజర్‌తో చర్చించి బస్సులు ఆపాలని ఆయన తెలిపారు.

పీహెచ్‌సీ వైద్యాధికారిగా బి.శృతి

పెద్దముడియం : మండలంలోని మేడిదిన్నె పీహెచ్‌సీ వైద్యాధికారిగా బొలిశెట్టి శృతి నియమితులయ్యారు. ఇక్కడ వైద్యాధికారిగా పని చేస్తున్న నేగల హుస్సేన్ నంద్యాల జిల్లాకు బదిలీపై వెళ్లారు.

మహా ధర్నాను జయప్రదం చేయండి

వేంపల్లె : ఈనెల 27, 28వ తేదీలలో విజయవాడలో కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాలు తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సి.బాదుల్లా విజ్ఞప్తి చేశారు. మంగళవారం వేంపల్లెలో మహాధర్నాకు సంబంధించిన బుక్‌లెట్లను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక, సామాన్య, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపడుతున్న మహా ధర్నాకు జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గం పద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి.రామాంజనేయులు, బాలాజి, దస్తగిరి, ఓబులేసు, ట్రిపుల్‌ఐటీ యూనియన్ నాయకులు బాబ్‌జాన్‌లు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని రైతుల ఆందోళన

జమ్మలమడుగు రూరల్ (మైలవరం) : దాల్మియా కర్మాగారంలో జరుగుతున్న బ్లాస్టింగ్ వల్ల తమ గ్రామాల్లోని ఇళ్లు, పొలాలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం దాల్మియా కర్మాగారం మెయిన్ గేట్‌ను రైతులు మూసివేసి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ గ్రామాల్లో పంటలపై బూడిద పడటంతో పాటు ఇళ్లకు నెర్రెలు వస్తున్నాయన్నారు. గతంలో పలుమార్లు సమస్యలను విన్నవించినా అధికారులు, ఫ్యాక్టరీ యజమాన్యం పట్టించుకోలేదన్నారు. దీంతో నవాబుపేట దుగ్గనపల్లె గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. యజమాన్యం తమ పొలాలను, ఇళ్లను తీసుకుని నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం రైతులతో ప్లాంట్ అధికారులు మాట్లాడి కర్మాగారం నుంచి పంపించారు.



కర్మాగారం మెయిన్‌గేట్‌కు తాళం వేసిన రైతులు

పునరావాస కాలనీలో పనులు వేగవంతం చేయాలి

జమ్మలమడుగు రూరల్ : గండికోట ముంపువాసుల పునరావాస కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్ పేర్కొన్నారు. మంగళవారం జమ్మలమడుగు ఆర్డీఓ కార్యాలయ ఛాంబర్‌లో ఆర్డీఓ జి. శ్రీనివాసులు అధ్యక్షతన వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ పునరావా సకాలనీలో రోడ్లు, కాల్వలు, విద్యుత్ పనులు జరుగుతున్నాయన్నారు. అధికారులు చొరవ తీసుకోని పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొండాపురం తహసీల్దార్ శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

పెద్దముడియం : మండల తహసీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొండసుంకేసుల, ఉలవపల్లె, చిన్నపసుపుల గ్రామాలలో జరుగుతున్న రీ సర్వే గురించి మండల సర్వేయర్‌లను అడిగి తెలుసుకున్నారు. మండలంలో రేషన్ బియ్యం పంపిణీ 85 శాతమే జరుగుతోందని వంద శాతం ఎందుకు పంపిణీ చేయలేకపోతున్నాని తహసీల్దార్ జ్యోతి రత్నకుమారిని ప్రశ్నించారు.



ముంపువాసులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ గణేష్‌కుమార్

వైఎస్సార్‌కు ఘన నివాళి

వేంపల్లె : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి తెలంగాణా పంచాయతీరాజ్ చాంబర్ గౌరవాధ్యక్షుడు పి.నరేంద్ర, కడప జిల్లా సర్పంచ్‌ల సంఘం గౌరవాధ్యక్షుడు వెన్నపూస అరవిందనాథరెడ్డి, ఇండియా పంచాయతీ పరిషత్ ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ముల్లంగి రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ ఉపాధ్యక్షుడు కొత్తపు మునిరెడ్డిలు ఘనంగా నివాళులర్పించారు. మంగళవారం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌ను వారు సందర్శించారు. వారు మాట్లాడుతూ వైఎస్సార్ హయాంలో గ్రామ పంచాయతీల సమస్యలను పరిష్కరించడంతోపాటు ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు గౌరవ వేతనం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికీ కూడా వైఎస్సార్ ఉమ్మడి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.



వైఎస్సార్ సమాధి వద్ద నివాళులర్పిస్తున్న పంచాయతీరాజ్, సర్పంచ్‌ల సంఘాల నాయకులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమలాపురం : పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ చాంద్ బాషా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఉన్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లను షిఫ్ట్ చేస్తున్నామన్నారు.